TIMES OF VARTHA (12-07-24)_times of varha main (13-2).qxd 7/12/2024 5:53 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 12 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 356 | పేజీలు 07 | వెల : 6/-


## ఉన్మాది ఘాతుకం

**వరంగల్ జిల్లాలో ప్రేమించిన యువతి తల్లిదండ్రుల హత్య**

**యువతి, ఆమె తమ్ముడి పరిస్థితి విషమం**

**అర్ధరాత్రి వేట కొడవలితో దాడి**

**గ్రామంలో ఉద్రిక్తత**


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరంగల్ జిల్లాలో ఓ ఉన్మాది.. ప్రేమించిన యువతి తల్లిదండ్రులపై అర్ధరాత్రి వేటకొడవలితో దాడి చేశాడు. ఈ ఘటనలో వారు మృతి చెందారు. యువతి, ఆమె సోదరునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జిల్లాలోని చెన్నారావుపేట మండలం 16 చింతల్ తండా గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 16 చింతల్ తండాకు చెందిన బానోత్ సుగుణ (35), శ్రీనివాస్ (40) దంపతులకు కూతురు దీపిక, కుమారుడు మదన్‌లాల్ ఉన్నారు. కాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రానికి చెందిన

మిగతా 6లో..

## ఇన్నాళ్లకు నేతన్నలు గుర్తొచ్చారా?

- పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు
- సిరిసిల్లలో ఆత్మహత్యలను ఆపలేదేం?
- పవర్‌లూంలు మూతపడేలా చేసింది మీరు కాదా.. కేటీఆర్‌కు బండి సంజయ్ కౌంటర్
- ఎర్రచందనం దొంగలను వదిలేది లేదు
- తిరుమలలో మీడియాతో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"ఇన్నాళ్లకు సిరిసిల్ల చేనేత కార్మికులు గుర్తుకొచ్చారా..? పదేళ్లు అధికారంలో కొనసాగిన మీరు ఎందుకు నేతన్నల సమస్యలు పరిష్కరించలేదు..? మీ హయాం నుంచి చేనేత కార్మికుల ఆకలి చావులు కొనసాగుతున్నది నిజం కాదా..?" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నిలదీశారు. ఈ మేరకు గురువారం కేటీఆర్ రాసిన బహిరంగ లేఖకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. "రాష్ట్రంలో పదేళ్లు మీరే అధికారంలో ఉన్నారు. మీరే డిఫ్యాక్టో సీఎంగా వ్యవహరించారు. 15 ఏళ్లుగా సిరిసిల్లలో మీరే ప్రాతినిధ్యం వహిస్తున్నా.. అక్కడ నేతన్నల ఆకలిచావులు కొనసాగుతూనే ఉన్నాయి. వారి సంక్షేమం కోసం మీరు చేసిందేమిటి..? బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి బకాయిలు కూడా చెల్లించకుండా పవర్ లూం సంస్థలు మూతపడేలా చేసింది మీరు కాదా..? రాష్ట్రంలోని చేనేత కార్మికుల కోసం ప్రధాని మోదీ వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను మీ హయాంలోనే ఏర్పాటు చేసిన సంగతి మరచిపోయారా..? రాష్ట్ర పాలకుల వైఫల్యం వల్లే నేడు నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని ఒప్పుకున్నందుకు సంతోషం. సిరిసిల్ల నేతన్నలు సంక్షోభం నుండి గట్టెక్కేందుకు నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నా" అని సంజయ్.. కేటీఆర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు.

**టీటీడీ వీరప్పన్ వారసుల చేతిలో ఉండేది**

తిరుమల: టీటీడీ గతంలో వీరప్పన్ వారసుల చేతిలో ఉందని, ఇకపై ఎర్రచందనం దొంగలను వదిలే ప్రసక్తి లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. గత పాలకులు అక్రమ దందాలతో శ్రీవారి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం

**పొంచి ఉన్న జింక వైరస్ ప్రబలనున్న డెంగ్యూ జ్వరాలు..**

**ఎవరు పబ్లిక్ హెల్త్ కార్మికులు, ఎవరు అవుట్ సోర్సింగ్ కార్మికులు వారి పని తీరుపై కరువైన అజమాయిషీ.!**

**అభివృద్ధి, గ్రీనరీ పనులు, సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలేవి?**

**అధ్వాన స్థితిలో డ్రైనేజీలు,**

**అవెన్యూ, ప్లాంటేషన్ సంరక్షణ చర్యలపై అధికారుల తనఖీలేవి?**

7లో..



## పన్నుల ఎగవేతపై కఠినంగా ఉండండి

**డీజిల్, పెట్రోల్‌పై వ్యాట్ ఆదాయం ఎందుకు తగ్గింది?**

**లిక్కర్ అమ్మకాలు పెరిగినా, రెవెన్యూ ఎందుకు పెరగలేదు?**

**రిజిస్ట్రేషన్లు, ఇసుక ద్వారా ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోండి**

**జీఎస్టీ చెల్లింపుల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించండి : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోండి. ప్రభుత్వంలోని అన్ని విభాగాలు నెలవారి లక్ష్యాలను నిర్ణయించుకుని తదనుగుణంగా ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలి. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై సంబంధిత విభాగాలు సంస్థాగతంగా వీలైనన్ని సంస్కరణలు చేపట్టాలి" అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లితో కలిసి ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ఆయా శాఖలకు సంబంధించిన ఆదాయ, వ్యయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని సీఎం అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా టార్గెట్ నిర్దేశించుకుని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తానే సమీక్ష నిర్వహిస్తానని వారిని అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి సంబంధిత శాఖలతో లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, పక్కాగా ఆడిటింగ్

మిగతా 7లో..

## 24 నుంచి బడ్జెట్ సమావేశాలు

- వారం రోజుల పాటు కొనసాగే అవకాశం
- ఈ నెల 25 లేదా 26న పూర్తిస్థాయి బడ్జెట్!
- 31లోపు ద్రవ్య బిల్లు ఆమోదం తప్పనిసరి
- 'రైతు భరోసా' పథకంపై శాసనసభలో చర్చ
- రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపైనా!
- ఇతర బిల్లులను సభలో ప్రవేశపెట్టే చాన్స్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24న ప్రారంభం కానున్నాయి. ఇవి దాదాపు వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. 25న లేదా 26న రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టవచ్చని సమాచారం. ఈ మేరకు సమావేశాల ప్రారంభ తేదీని ప్రభుత్వం ఖరారు చేసింది. బడ్జెట్ సమావేశాలను ఈ నెలలోపే పూర్తి చేసి, రాష్ట్ర వ్యయాలకు సభ అనుమతి పొందాల్సి ఉన్నందున.. గురువారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండ ప్రకాష్, అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రనాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం 'ఓట్-ఆన్-అకౌంట్' బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఫిబ్రవరి 10న 'ఓట్-ఆన్-అకౌంట్' బడ్జెట్‌ను తీసుకొచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.2,75,891 కోట్లతో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, శాసన సభ అనుమతి పొందింది. ఇందులో నాలుగు నెలలు అంటే.. ఏప్రిల్, మే, జూన్, జూలై కోసం రూ.78,911 కోట్ల వ్యయానికి సభ ఆమోద ముద్ర వేసింది. ఆగస్టు 1 నుంచి మళ్లీ వ్యయాలకు చిక్కు వచ్చి పడుతుంది. ఈ దృష్ట్యా పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, శాసనసభ ఆమోదం పొందాల్సి ఉంది. అందుకే ఈ నెల 24 నుంచి సమావేశాలను ప్రారంభించాలని స్పీకర్ అధ్యక్షతన భేటీలో నిర్ణయించారు. కేంద్రం 23న లోక్‌సభలో 2024-25కు పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. అందులో గ్రాంట్లు, పన్నుల వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) కింద వచ్చే నిధులను రాష్ట్రం పరిశీలిస్తుంది. వాటి ఆధారంగా రాష్ట్ర బడ్జెట్‌కు తుది రూపునిచ్చి అసెంబ్లీలో పెట్టనుంది. అనంతరం ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం పొందాలి. ఈ నేపథ్యంలో సమావేశాలను 24న ప్రారంభించి 28న ఆదివారం మినహా 31వ తేదీ వరకు ఏడు రోజుల పాటు కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఒకవేళ పొడిగించాలనుకుంటే.. ఈ నెల 31లోపే ద్రవ్య మినిమయ బిల్లుకు సభ ఆమోదం పొందాల్సి ఉంటుంది.

**'రైతు భరోసా'పై చర్చ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'రైతు భరోసా' పథకంపై ఈ సమావేశాల్లోనే చర్చను చేపట్టనుంది. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి ఆధ్వర్యంలోని క్యాబినెట్ సబ్ కమిటీ బుధవారం నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సదస్సులు నిర్వహిస్తూ.. ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని జాతీయ రహదారుల్లో కోల్పోయిన, ధనవంతుల భూములకు వర్తింపజేసిందని కాంగ్రెస్ సర్కారు ఆరోపిస్తోంది. పైగా.. రైతు భరోసాకు కొత్త విధివిధానాలు తయారు చేస్తామని, అసెంబ్లీలో చర్చకు పెట్టి, సభ్యుల అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు రైతుబంధు కింద కానీ, రైతు భరోసా ద్వారా కానీ అన్నదాతల ఖాతాల్లో డబ్బు జమ

మిగతా 6లో..

## వడ్డీలూ చెల్లించలేని దుస్థితి: కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వికసిత్ భారత్‌లో భాగంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను ఆవిష్కరించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. పేదవాడి ఇంట్లో టాయిలెట్ నుంచి చంద్రయాన్ వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ కేంద్రం ముందుకు సాగుతుందని తెలిపారు. గురువారం వాసవి బృందావన్ సభ్యుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రం కట్టుబటి ఉందని అన్నారు. కానీ గత ప్రభుత్వం హైదరాబాద్ అంటే హైటెక్ సిటే అనే విధంగా వ్యవహరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి హైదరాబాద్ నగరంపై ఒక ప్రణాళికే లేదని విమర్శించారు. తాను ఎప్పటికీ మీకు అందుబాటులో ఉంటానని, మీకు ఎక్కడ

మిగతా 7లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
12-07-2024


## మీరందరూ ఒకేసారి వెళ్ళద్దుసార్



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూరు

మాక్లూర్ మండలం వల్లభా పూర్ గ్రామంలో జరిగిన పదోన్నతి సన్మాన కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్లుగాపదోన్నతి పొందిన దేవా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ మరియు విజయరాజ్ ,బదిలీ అయిన ఉపాధ్యాయులు రాధాకిషన్, రావు మహేష్ లను గ్రామస్తులు,విడిసి మరియు మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఒకేసారి ఐదుగురు ఉపాధ్యాయులు పదోన్నతి సందర్భంగా బదిలీపై వెళ్తుంటే గ్రామస్తులు మరియు విద్యార్థులు బాధపడ్డారు. మీరు వెళ్లొద్దు సార్ అంటూ అడ్డుపడ్డారు. దీనితో ఉపాధ్యాయుల సైతం కన్నీరు పెట్టుకున్నారు. అక్కడికి పెద్ద ఎత్తున వచ్చిన గ్రామస్తులు మాట్లాడుతూ,ఈ పాఠశాల ఉన్నతికి, అభివృద్ధికి ఈ ఉపాధ్యాయులే తార్కాణం. వారు లేనిది అభివృద్ధి లేదు,గుర్తింపు లేదు అని వాళ్ళు కొనియాడారు. మాక్లూర్ మండల ఉపాధ్యాయులకు వల్లభాపూర్ ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులని పిఆర్ టియు అధ్యక్షులు లక్ష్మీనారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మాక్లూర్ సొసైటీ మాజీ అధ్యక్షులు దయాకర్ రావు, రాజేశ్వరరావు, రచ్చ మురళి పాల్గొని ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు.

## రాష్ట్ర కార్యదర్శికి ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని, స్వాదేశానికి తిరిగి వచ్చిన సందర్భముగా,మాక్లూర్ మండల బీజేపీ పార్టీ నాయకులు స్వాగతిస్తూ, ఆయన స్వంతగ్రామం అంకాపూర్ లో కలిసి,షాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో మాక్లూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు కొలుకుల రాజేందర్ రెడ్డి, కోశాదికారి మరియు శక్తి కేంద్రం ఇంచార్జి దేదావత్ రమేష్ నాయక్, కార్యదర్శి సంజీవ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొబ్బిలి రమేష్, దళిత మోర్చా అధ్యక్షులు రాజు, మండల అధికారప్రతినిధి అశోక్ చౌహన్, ముఖ్యకార్యాకర్త ప్రభాకర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రపంచ జనాభా దినోత్సవంతో పాటు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము నిర్వహించారు.వ్యాధులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడగాలని, లేనియెడల చేతులకు అంటుకున్న సూక్ష్మజీవులు శరీరంలోకి వెళ్లి వ్యాధుల్ని కలగజేస్తాయని పేర్కొన్నారు.అలాగే అధిక జనాభా వల్ల మనకు అనేక రకాలుగా నష్టం వాటిల్లుతుందని ,కావున జనాభాను నియంత్రించాల్సిన అవసరం ఉందని దీనివల్ల వాతావరణ కాలుష్యము, ఆహార కొరత లేకుండా ఉంటుందని జీవశాస్త్ర ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం మాధవి,రాజమణి, ఉపాధ్యా యులు, విద్యాని విద్యార్థులు, పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తారని ఈరోజు కళాశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ వైద్య నిపుణులు రొటేరియన్ డాక్టర్ జలగం తిరుపతిరావు హాజరయ్యారు. అనంతరం ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అనగా 1989 నుంచి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచంలో వస్తున్న మార్పుల గురించి తెలియజేస్తూ నేటి యువత రేపటి భావితరాలకు రోల్ మోడల్ గా నిలిచి విద్యార్థి దశ నుంచే దిశ నిర్దేశాన్ని ఏర్పరచుకొని సమాజంలో జరుగుతున్న పరిణామాల గురించి ఒక జట్టుగా కూడి వాటిపై తగిన విధంగా నిర్ణయాలు తీసుకొని పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఆర్ కళాశాల అధినేత డాక్టర్ మారయాగౌడ్,క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, శ్రీకాంత్ జవహర్,సాగర్ మలాని,చిలక ప్రకాష్, జ్ఞాన ప్రకాష్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై పోలీసు దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

### న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటుకు డిమాండ్

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యుడు,న్యాయవాది రవి కుమార్ పై స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమా రెడ్డి భౌతిక దాడి చేయడంపట్ల తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు నిజామాబాద్ న్యాయవాదం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి విధులను బహిష్కరించి జిల్లా కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదిపై దాడిని భార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, దాడి శోచనీయమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ పేర్కొన్నారు. కాక్షిదారుని బెయిలులో జామానతు పేపర్లు సమర్పించడానికి వెళ్లిన సమయంలో కావాలని కాలయాపన చేయించడం ఒక నేరమైతే వచ్చిన వెంటనే న్యాయవాది పై మ్యాన్ హ్యాండిల్ చేయడం మరొక నేరమని జగన్ తెలిపారు. న్యాయవాదిపై భౌతిక దాడి చేసిన పోలీసు అధికారి ఉమారెడ్డి వెంటనే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని,సదరు అమానుష నేరంపై న్యాయవిచారన జరిపి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదులపై ఇటీవల జరిగిన దాడుల దృశ్యం ప్రత్యేక న్యాయవాద రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని బాధ్యులైన పోలీస్ విధుల నుంచి తొలగించి వారిపై నమోదు చేయాలని చట్టపర చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తమ ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బార్ కౌన్సిల్ నెంబర్ రాజేందర్ రెడ్డి,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పిండం రాజు,ప్రధాన కార్యదర్శి వసంతరావు, సంయుక్త కార్యదర్శి,కోశాధికారి దీపక్,లైబ్రరీ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మాణిక్ రాజ్,ఎర్రం విగ్నేష్,సీనియర్ న్యాయవాది ఎర్రం గణపతి,గొర్రెపాటి మాధవరావు,టి. గంగాధర్,అల్గొట్ రవీందర్ శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు కవితా రెడ్డి,విశ్వక్సేన్ రాజ్,ఆరేటి నారాయణ,పులి జైపాల్ పాల్గొన్నారు.

## వికాస తరంగణి ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు ఆరోగ్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల పరిధిలోని ఆర్టీసీ కాలనీలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో,వారి బృందం జిల్లా వికాస తరంగణి ఆధ్వర్యంలో, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించిన వి.ఐ.ఎ. అన్న పరీక్ష ద్వారా, కల్పో స్కోప్. అనే పరికరంతో, మహిళల మహిళలకు ఈరోజు "గర్భాశయ ముఖద్వారా" మరియు "రొమ్ము పరీక్షలు" ఉచితంగా డాక్టర్లతో పరీక్షలు నిర్వహించి,అవసరము వున్న వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది.తదుపరి పరీక్షలు అయిన బయోప్సి, అల్ట్రా స్కాన్, మయోగ్రాపి, మొదలైన పరీక్షలను వైద్యుల ద్వారా అందించి,మహిళలకు ఏ సమస్యలు రాకుండా కాపాడుతుంది.క్యాన్సర్ రహిత సమాజం కోసం వికాస తరంగిణి ప్రయత్నం చేస్తుంది.మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కాకుండా కర్ణాటక, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, మరియు నేపాల్ ప్రాంతాలలో ఇప్పటివరకు 1367 వందల శిబిరాలు నిర్వహించి, 26 లక్షల మహిళలకు అవగాహనవికాస తరంగిణి కలిగించింది.వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలో 200 మంది మహిళలకు సేవలు అందించామని ఈ సంస్థ తెలిపింది. ఈ కార్యక్రమములో మహిళ ఆరోగ్య వికాస్ కేంద్ర సమన్వయకర్త శ్రీమతి మాధవి రవీంద్ర నిర్వహించు, తెలంగాణ ఆరోగ్య వికాస్ సమన్వయ కర్త ఉషా కుంతి, మిగిలిన సభ్యులు మరియు నిజామాబాద్ జిల్లా వికాస్ తరంగణి సభ్యులు శ్రీమతి లక్ష్మి ప్రభాకర్ రెడ్డి బృందము చక్కటి సేవలను అందించారు. శ్రీమతి లలితా జనార్ధన్ దంపతులు ఈ యొక్క శిబిరానికి చక్కటి సహకారాన్ని అందించాని కాలనీ అధ్యక్షులు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రమాదేవి, ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ (నడిపన్న), ప్రధాన కార్యదర్శి ఏమ్.రోహిత్, కోశాధికారి వి.సుమన్, కాలనీ దేవాలయ అధ్యక్షులు జి.హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సుదర్శన్ గౌడ్, కోశాధికారి డివి రాములు, మరియు సభ్యులు జె. అశోక్, కె.రంగాచారి మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించండి

### హైదారాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కామారెడ్డి జిల్లా రికార్డ్ అసిస్టెంట్ లు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ తహసీల్దార్ కార్యాలయం లో పని చేసే రికార్డ్ అసిస్టెంట్ ల సమస్యలను పరిష్కారం చేయాలని కామారెడ్డి జిల్లా పలు మండల రికార్డ్ అసిస్టెంట్ లు హైదారాబాద్ కలెక్టర్ అనుదీప్ కు కలిసి మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్ఎ లను రెగ్యులరైజ్ చేస్తు చట్ట విరుద్ధంగా జిల్లా లెవల్ పోస్టులనుమల్టీజోనల్,అంతర్గత జిల్లా లో సర్దుబాటు చేశారు.ఈ రికార్డ్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్ పోస్టులు జిల్లా లెవల్ పోస్టులు కానీ గత బిఆరెస్ ప్రభుత్వం వారిని వారి కుటుంబలను అస్తవ్యస్తంగా చేసి కామారెడ్డి నుండి ములుగు హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో సర్దుబాటు చేశారు చేసి వారికి 5 నెలలు జీతాలు పనిచేశారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఎంప్లాయి ఐడిలు జీతాలు ఇచ్చిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు రాములు గారు,టెస్రా కలెక్టరేట్ అధ్యక్షులు అజయ్, రికార్డు అసిస్టెంట్లు సత్యనారాయణ,పెంటయ్య పాల్గొన్నారు.

## డాక్టర్ రాములు అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ క్రియాశీల గ్రామస్థాయి నాయకుడు, డాక్టర్ రాములు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి తన అనుచర గణంతో కోనాపూర్ కు తరలివచ్చి అంత్యక్రియలో భాగస్వాములయ్యారు.ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం కోనాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీరనిలోటని అన్నారు. తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని, డాక్టర్ రాములు కుటుంబ సభ్యులకు వ్యక్తం చేశారు. ఆయన లేని లోటును తట్టుకునే శక్తి యుక్తులు వారి కుటుంబ సభ్యులకు కలిగించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు , తదితరులు, పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో పిల్లల ప్రాణాలకు హాని కలిగితే చర్యలు తప్పవు

### విద్యాశాఖ అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే ధన్పాల్

### సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఘటన పై ఆరా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో పిల్లల ప్రాణాలకు హాని కలిగినా కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా హెచ్చరించారు.సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల కింద 8వ తరగతి చదువుతున్న సులోచన అనే విద్యార్థిని కరెంటు షాక్ తగిలి గాయలపాలైన విషయం తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం పాపా తల్లితండ్రులతో కలిసి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారికి ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు అర్బన్ లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్న ఇంకా చాలా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గు చెటని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పైన దృష్టిపెట్టాలన్నారు. నిర్లక్ష్యంతో పిల్లలు ప్రాణాలు పోతే చూస్తూ ఊరుకోమని ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఖైజార్, ఆనంద్, పవన్, కృష్ణ, బాబీ, సారంగాపూర్ మండల బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.500 కోట్ల పెట్టుబడి.. ముందుకొచ్చిన మైక్రోలింక్ నెట్ వర్క్స్

అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణాలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పా టు చేసేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పిఎస్ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రమల క్లస్టర్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి 'పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ రంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని, దీనిద్వారా 700 మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి చెప్పారు. డేటా ట్రాన్స్ మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వరక్స్ గ్లోబల్ లీడర్ గా ఉంది. తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరతలేదని మంత్రి వెల్లడించారు. సమావేశంలో పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీరంగారావు, డైరెక్టర్ న మ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డా. డెనిస్ మొ టావా, సియాన్ ఫిలిప్స్, జో జోగ్భి, అశోక్ పెర్సోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
12-07-2024


# సేవా కార్యక్రమాలకు కేరాఫ్ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజానికి తమదైన శైలిలో సేవలందిస్తూ కేరాఫ్ అడ్రస్ గా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిలుస్తుందని, ప్రతీ ఒక్కరిలో మానవత్వాన్ని తట్టి లేపుతు సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని నిరంతర ఈ పుణ్య కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థలో తాను ఒక సభ్యులైనందుకు ఆనందంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని దుబ్బ రోడ్డులో గల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయానికి ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సందర్శించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ పుట్టినప్పటి నుంచి తాను సంస్థకి చేయుతగా నిలుస్తున్నానని,నిర్విరామంగా సేవలు నిర్వహించడంలో ముందుంటుందని కోనియాడారు.ఎవరు చేయలేని సేవలు ఒక్కో సందర్భంలో మనస్సు చలించే సన్నివేశాలు విరి సేవల్లో చూసినప్పుడు మానవత్వం దైవత్వంగా కనపడుతుందన్నారు.



సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తాను ఆదర్శంగా నిలవడమే కాకుండా సమాజానికి సేవకు తన జీవితాన్నే అంకితం చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శన మన్నారు.మనశ్శాంతి కోవెల ఆశ్రమ ఏర్పాటుకు,నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చిటిమిల్ల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దుకూరి సాయిబాబు,కార్యవర్గం సుమిల శర్మ, సుజాత సూర్య రాజ్,చందా జగన్ మోహన్,దారం గంగాధర్, సూజాత రెడ్డి, జయదేవ్,రాజు,నవనాథ్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్ మాట్లాడుతూ అధిక జనాభాతో అనేక సమస్యలుంటాయన్నారు.ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జనాభా నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి రాఘవేంద్ర బాబు, ప్రోగ్రాం చైర్మెన్ చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వన మహెూత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ ఆర్ వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారంవన మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ హాజరై మొక్కను నాటారు. ఈ సందర్భం గా డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొక్కల పెంపకంను ఉద్దేశించి వన మహెూత్సవ కార్యక్రమంను రూపొందించినందున ప్రతి ఒక్కరు మొక్కను నాటి వాతావరణ ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాలని, వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గించాలన్న ,వర్షాలు సకాలంలో కురవాలన్నా, గ్లోబల్ వార్మింగ్ తగ్గాలన్న మొక్కల పెంపకం ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ,జిల్లా అధ్యక్షులు బంగారు రవి,ఉపాధ్యాయులు మనెమ్మ, రోజరని, హరిప్రియా, అన్నపూర్ణ,రవళి, అలీం,అజాం, నరహరి,ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి సాయికుమార్, మచ్చేందర్ ముదిరాజ్,మన్నే సాయి ప్రసాద్,అంజయ్య, పాల్గొన్నారు.

# నందిపేట్ మండల ఉపాధ్యాయుల దాతృత్వం

### పదవి విరమణ పొందిన ఉద్యోగికి ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండల విద్యా వనరుల కేంద్రంలో గత 32 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్ గా కాంటాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం ఆదేశాల మేరకు 61 సంవత్సరాలు నిండిన సందర్భంలో పదవి విరమణ పొందిన మీరా మొయినుద్దీన్, దశరథ్ కు మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ముఖ్యంగా వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పదవి విరమణ ప్రోత్సాహకాలు ఏమీ లేకపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహాలకు లోనైన సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు బాసటగా నిలిచారు. వీరికి పదవి విరమణ ప్రోత్సాహంగా మండలంలోని అందరూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి డబ్బులు పోగేసి వీరి రిటైర్మెంట్ బెనిఫిట్ గా స్వంతంగా రూ. 82వేలు ఆర్థిక సహాయం చేశారు. దీనిపట్ల మండలంలోని ప్రజలు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, నందిపేట్, డొంకేశ్వర్ మండల పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు కిషన్, ప్రసాద్, నరేష్, రామ్ రెడ్డి, ఎల్



ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు సాయి గౌడ్, భోజరాం, పి ఆర్ టి యు నాయకులు రఘువీర్, భూషణ్, రమేష్, యుటిఎఫ్ నాయకులు రాజు, టి పి టి ఎఫ్ నాయకులు మల్కన్న, సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజు, సాగర్, పవిత్రన్, నగేష్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో, రెడ్ కార్డుల విధానాన్ని వెంటనే రద్దు చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఇటీవల సింగరేణి యాజమాన్యం ఎల్లో కార్డు, రెడ్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టి, కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆ విధానాలను వెంటనే రద్దు చేయాలని సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ పిలుపుమేరకు గురువారం గని మేనేజర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవల సింగరేణి యాజమాన్యం సిఎంఆర్-17 లో ఎక్కడ పొందుపరచని అంశాలను, ఎల్లో కార్డు, రెడ్ కార్డ్ విధానమంటూ, సూపర్వైజర్ లను, కార్మికులను ఒత్తిడికి గురి చేసే విధంగా, వారి వ్యక్తిగత మొబైల్ నెంబర్లకు మెసేజ్లు పంపడం జరుగుతుందన్నారు. సింగరేణిలో ఉత్పత్తి సాధించడంలో మొదటి వరుసలో వుండే సూపర్వైజర్ లను, కార్మికులను మానసికంగా ఒత్తిడికి గురి చేయడం సరికాదని తెలిపారు. ఎల్లో కార్డు, రెడ్ కార్డు విధానాన్ని వెంటనే యాజమాన్యం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సుభాష్ చంద్రబోస్, జాహీద్, కొండపల్లి నరసయ్య, రాజ కొమురయ్య, కిషన్, సిరికొండ రాకేష్, వేణుగోపాల్, రాజశేఖర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని ఒప్పంద కార్మికులు హెచ్డీఎఫ్సీ ద్వారా వేతనాల ఖాతా పొంది ఉండటం ద్వారా ఆ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి సూచించారు. సింగర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలో ప్రమాద బీమా పై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఖాతా కలిగి ఉన్న కార్మికులకు ప్రమాదంలో మృతి చెందిన ప్రమాద బీమా 20 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కార్మికునికి డెబిట్ కార్డును నెలలో ఒకసారి ఉపయోగించిన పది లక్షలు అదనపు బీమా ప్రయోజనం పొందడానికి వీలవుతుందన్నారు. కార్మికుడు ప్రమాదంలో మృతి చెందిన సందర్భంలో కుటుంబంలో 18 సంవత్సరాలు పిల్లలు ఎవరైనా ఉండి చదువుకున్నట్లయితే వారికి 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం బ్యాంకు అందిస్తుందని తెలిపారు. ప్రమాదంలో అంగవైకల్యం పొందిన 20 లక్షల బీమా సదుపాయం అందుతుందన్నారు. కార్మికుడు అనారోగ్య




కారణాలతో ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతున్నప్పుడు రోజుకు వెయ్యి రూపాయల చెప్పిన 15 రోజులపాటు ఆర్థిక సహాయం, ఏడాదిలో గరిష్టంగా 15 వేల రూపాయలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ విశ్రాంత్, డివైపిఎం ఆసిఫ్, అన్ని గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన టెండర్లో పాత మహిళా కార్మికులనే కొనసాగించాలి

### ఎస్సికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

### సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఓటు జి ఎం వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ మహిళా కార్మికులను నూతన టెండర్లో సైతం వారినే కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఏరియా ఎస్ఓటూ జిఎం రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, వారి టెండర్ ముగిసి కొత్త టెండర్ వచ్చిన, ఆ టెండర్ లో సైతం పాత కార్మికులనే కొనసాగుతున్నారని, అదేవిధంగా ఏరియాలోని ఏరియా స్టోర్స్, వర్క్ షాప్, ఎస్ అండ్ పిసి విభాగంలో సైతం గత రెండు సంవత్సరాలుగా హౌస్ కీపింగ్ టెండర్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కొనసాగించాలని కోరారు. జూలై 18తో వీరి టెండర్ ముగిసి, కొత్త టెండర్ ప్రారంభమవుతుందని, కొత్త టెండర్లో సైతం పాత మహిళా కార్మికులనే కొనసాగించాలన్నారు. ఈ విషయమై సింగరేణి ఏరియా అధికారులు సైతం సానుకూలంగా స్పందించి, పాత కార్మికులనే తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ, కొత్తగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ మాత్రం ససేమిరా అంటూ మొండిగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. పాత కార్మికులను కాకుండా కొత్త కార్మికులను తీసుకొని, దీనిని దందా లాగా కాంట్రాక్టర్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, పాత కార్మికుల్నే కొనసాగించే విధంగా పద్ధతి మార్చుకోవాలని సూచించారు. లేని పక్షంలో పోరాటానికి



సైతం కార్మికులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, జడల ప్రవీణ్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకురాలు భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, లావణ్య, సరోజ, స్వప్న, రమ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి, జీవితంలో మంచి స్థాయికి ఎదిగి, వారిని సంతోష పెట్టాలని, ఆ దిశగా ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని మంచిర్యాలకు చెందిన రిటైర్డ్ బోటని ప్రొఫెసర్ జిపివి శేఖర్ సూచించారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా గురువారం పట్టణం లోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో జీవన నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అరుణ జ్యోతి, ప్రణీత, విజయనిర్మల, స్వప్న, రవీందర్, శేఖర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాలతోనే సింగరేణిని పరిరక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్మిక ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి, కేకే 5 గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. గురువారం ఏరియాలోని కేకే 5 గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కేటాయించిన బొగ్గు గనుల డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జూలై 7 నుండి 13 వరకు పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎదుట ధర్నాలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియా జిఎం కార్యాలయ నిరాహార దీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ చేసే పోరాటాలకు కార్మికులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీ కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర పౌరుడై ఉండి, కనీస బాధ్యత లేకుండా నూతన గనులను సింగరేణి కాకుండా వేలంపాటలో ప్రైవేట్ కంపెనీ ఇస్తున్నారని విమర్శించారు. గతంలో వేరే రాష్ట్రంలో ఇచ్చిన మాదిరిగానే మన రాష్ట్రానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకొని సింగరేణి బొగ్గు గనులు కేటాయించాలని, లేనిపక్షంలో మరో సకలజనుల సమ్మెకు సైతం కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సింగరేణి యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడానికి ఎల్లో కార్డు, రెడ్ కార్డ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇది కార్మిక హక్కులకు భంగం కలిగించే విధానమని, వెంటనే ఈవిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి జరుపుల ప్రేమ్ లాల్, నాయకులు మేకల సంతోష్, బానోతు నాగేశ్వర్ నాయక్, సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, గాజే హేమచందర్, పంగ చంద్రశేఖర్, గడ్డం సంపత్, గోత్తగిరి ప్రసాద్, సాధుల సంపత్, సాంబ శ్రీకాంత్, ధరావత్ రాజ్ కుమార్, గుగ్గులోత్ రాంబాబు, ఊరుగొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
12-07-2024



## బ్యాడ్మింటన్ డబుల్స్ లో కప్పు సాధించిన



### మల్లారెడ్డి గూడెం యువ నాయకుడు అన్నం మల్లేష్ కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

అటు వ్యాపారం, ఇటు రాజకీయంతో బిజీ గా ఉండే అన్నం మల్లేష్ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని గుర్తించి గత మూడు సంవత్సరాలుగా మనసురాబాద్ లోని ఒలింపస్ బ్యాడ్మింటన్ లో తన ఆటను మెరుగుపరుచుకున్నాడు. గతం లో జరిగిన టోర్నమెంట్ లలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన ఆయన గత వారం రోజులనుండి జరిగిన సీజన్ 7 లో ప్రతీ గేమ్ లో గెలిచి ఫైనల్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో గెలిచారు. గురువారం నిర్వహించిన ఫైనల్స్ గెలిచి కప్పు ను సొంతం చేసుకున్నారు. ఒలింపస్ నిర్వాహకులు భాస్కర్, దయానంద్ రెడ్డి, యాదాద్రి జిల్లా మాజీ వైద్యాధికారి గార్ల చేతుల మీదుగా కప్పు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుతాయన్నారు. ప్రతీ రోజూ ఏదో ఒక ఆటను ఎంచుకొని ఆడటం వలన ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునన్నారు. యువకులు క్రీడలపై ఇష్టాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

# సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలి
### లేని పక్షంలో సకల జనుల సమ్మె

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమై ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలపై ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, కార్యదర్శి ఎండి అక్బర్ అలీ,ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణలు తెలిపారు. సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను వేల వేయకుండా,సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, జులై 8 నుండి 13 వరకు సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్షలు గురువారం 4వ రోజుకు చేరుకోగా, ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేయాలని కుట్ర చేస్తుందని, అదే గనుక జరిగితే దేశ, రాష్ట్ర ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరమైతే రాష్ట్ర ప్రజలు అందరూ రాబోయే రోజుల్లో కూలీలుగా మారి, బతకాల్సి వస్తుందన్నారు. తెలంగాణ కొంగు బంగారమైన తల్లి లాంటి సింగరేణిని నమ్ముకుని ప్రత్యక్షంగా కొన్ని వేల మంది సింగరేణి ఉద్యోగులు, పరోక్షంగా కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్న విషయం అందరికి తెలిసిందేనని,అలాంటి సింగరేణికి రావాల్సిన బొగ్గు గనులను వేలంపాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులు కట్టబెడితే రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి, నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడిచిపెట్టి, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరో సకలజనుల సమ్మెకి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్,రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య,బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, డి మనోహర్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, బ్రాంచ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య,అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించిన డిఆర్డిఓ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల వసతి గృహాన్ని గురువారం డిఆర్డిఓ కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహానికి అవసరమైన మరమ్మతుల పనులు చేపట్టుటకు, ప్రతి గదిలో ఫ్యాన్, తలుపులు, పిల్లలకు త్రాగునీటి వసతి, వాడుకొనే నీటి సౌకర్యం గురించిన అన్ని మరమ్మతు పనులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్, పాఠశాల ప్రిన్సిపల్ జయ కృష్ణారెడ్డి, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అభిప్రాయ సేకరణకు తరలిన మండల రైతులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అదిలాబాద్ పట్టణంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా రైతు భరోసా కార్యక్రమం రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ ఆధ్వర్యంలో మండల రైతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు అవసరమైన సూచనలు ఈ సమావేశంలో అందజేయడం జరుగుతుందన్నారు.

## బైక్‌ను డీ కొట్టిన ఏఎస్సై కారు.. వ్యక్తికి తీవ్రగాయాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బైక్ ను నడుపుతూ రోడ్డు దాటుతూవెళుతున్న ఓవ్యక్తిని ఏఎస్సై కారుతో డీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలైన ఘటన నవీపేట్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని మహంతం గ్రామానికి చెందిన సంగెమ్ రఘుపతి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా బైక్ పై రోడ్డు దాటుతుండగా నిజామాబాద్ నుండి నవీపేట్ కు వస్తున్న నవీపేట్ ఏఎస్సై గఫార్ తన కారుతో డీకొట్టడంతో రఘుపతికి తీవ్ర గాయాలై రోడ్డుపై పడిపోయాడు. సదరు ఏఎస్సై క్షతగాత్రుడిని పట్టించుకోకుండా వెళ్లిపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా మెరుగైన చికిత్స కొరకు ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. ఈఘటనపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సైయాదగిరి గౌడ్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఏఎస్సై క్షతగాత్రులను పట్టించుకోకుండా హిట్ అండ్ రన్ చేసిన ఓపోలీస్ అధికారి ఈవిధంగా వ్యవహరిస్తే పోలీస్ ఉన్నతా ధికారులు ఏవిధమైన చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి మరి.

## వాట్సాప్ లో వస్తున్న వదంతులు నమ్మొద్దు : ఆర్‌డిఓ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డులో మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ప్రజలు మీసేవ సెంటర్లకు చక్కర్లు కొడుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు వాస్తవం కాదని బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు వస్తే మీడియా ద్వారా మేమే తెలుపుతామని వాట్సాప్ లో వచ్చే కథనాలను ప్రజలు నమ్మే మోసపోవద్దన్నారు. ఈ విషయంలో నిరుపేద ప్రజలు మాయగాల మాటలకు మోసపోవద్దని సూచించారు.

## తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన మోహన్ రెడ్డి

### ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లోని సహకార యూనియన్ కార్యాలయంలో పూజలు నిర్వహించి చైర్మన్ గా భాద్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని అందుకు మోహన్ రెడ్డి నిదర్శనం అని తెలిపారు. పార్టీ కష్టకాలంలో మోహన్ రెడ్డి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్నారని, రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా నియమితులయ్యారు అనే ప్రక్రియలో తన వంతుగా పూర్తి మద్దతు తెలిపారని వారు అన్నారు. మోహన్ రెడ్డికి ఇంత గౌరవం దక్కింది అంటే అది ఆయన పడిన కష్టమని, పార్టీ కోసం పడ్డ కష్టమని, అదేవిధంగా సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారని అన్నారు. సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా.. మానాల ఈ సందర్భంగా సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు సుదర్శన్ రెడ్డికి, షబ్బీర్ అలీకి, జీవన్ రెడ్డికి, మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, నా మీద నమ్మకంతో ఇచ్చిన సహకార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మంత్రి పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంటు బాధ్యులు జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, మాజీ ఎంపీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ రోహిత్ చౌదరి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, అగ్రో ఇండస్టిక్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, గడుగు గంగాధర్, నాగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు కొమురయ్య, బాల్కొండ సునీల్ రెడ్డి, ఆర్మూర్ వినయ్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు వచ్చి మోహన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వివిధ మండల్లల అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకో పైలట్లు రైల్వే కుటుంబంలో ప్రాముఖ్యమైన సభ్యులు



### వారి సంక్షేమానికి రైల్వే ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది
### క్రూ రన్నింగ్ రూమ్ లో వారికి నచ్చిన విధంగా వసతి సౌకర్యాలు
### మీడియా టూర్ సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సౌత్ సెంట్రల్ రైల్వే కుటుంబంలో లోకో పైలెట్లు ప్రాముఖ్యమైన సభ్యులని వారి సంక్షేమం కోసం రైల్వే ప్రథమ ప్రాధాన్యత నిస్తుందని సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ అన్నారు. నిజామాబాద్‌లోని రైల్వే స్టేషన్లో గల క్రూ రన్నింగ్ రూమ్‌లో గైడెడ్ మీడియా టూర్ ని నిర్వహించిన హైదరాబాద్ డివిజన్ హైదరాబాద్ డివిజన్ నిజామాబాద్‌లోని క్రూ రన్నింగ్ రూమ్‌లో లోకో పైలట్‌లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, రైలు మేనేజర్ (రన్నింగ్ స్టాఫ్)లకు అందిస్తున్న సౌకర్యాలపై మీడియా గైడెడ్ టూర్‌ని నిర్వహించింది. ఈ టూర్ లో హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డాక్టర్ అనిరుధ్ పరమర్, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ జీషాన్ అహ్మద్ ఇతర అధికారులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ మీడియాతో మాట్లాడుతూ లోకో పైలట్‌లు రైల్వే కుటుంబంలో ముఖ్యమైన సభ్యులని, రైల్వే వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. రన్నింగ్ సిబ్బంది నిర్ధారిత డ్యూటీ గమ్యాన్ని చేరిన తరువాత తదుపరి డ్యూటి ఎక్కే వరకు వారికి సరియైన విశ్రాంతిని అందించేందుకు అన్నీ సౌకర్యాలతో కూడిన రన్నింగ్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. లోకో పైలట్‌ల పని గంటలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, వారికి సమాయనుసారం ఇవ్వవలసిన విశ్రాంతిని సరైన సమయానికి ఇస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ రన్నింగ్ రూమ్‌లో మొత్తం 27 ఎయిర్ కండిషన్డ్ రూమ్లు ఉన్నాయని, ఈ రూమ్‌ల ద్వారా




రోజుకు 60 మంది సిబ్బందికి వసతి కల్పిస్తున్నట్టు ఆయన అన్నారు. సిబ్బందికి సబ్సిడీ ధరలతో ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఈ రన్నింగ్ రూమ్‌లో లాంజ్/రీడింగ్ రూమ్, ధ్యానం కోసం యోగా గది, లాండ్రీ, షూ షైనింగ్ మెషిన్, క్లీన్ వాష్‌రూమ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు, బెడ్ ఆక్యుపెన్సీ సిస్టమ్‌తో రిసెప్షన్, మెకనైజ్డ్ వాష్డ్ లినెన్, సౌకర్యవంతమైన మంచాలు, పరుపులు, డైనింగ్ హాల్, మాడ్యులర్ కిచెన్, స్టోర్, మంచినీటి సరఫరా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. తదనతరం సిబ్బందికి రన్నింగ్ రూమ్ వద్ద సిబ్బంది పని తీరు పై వివరించారు. ఈ టూర్ లో రన్నింగ్ సిబ్బంది కూడా మమేకమైనారు. హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ఇతర అధికారులు, మీడియా సిబ్బందితో కలిసి డైనింగ్ హాల్‌లో రన్నింగ్ సిబ్బందితో కలిసి భోజనం చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ మధ్యాహ్న భోజన సమయంలో లోకో పైలట్‌లతో వివరంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. డివిజనల్ రైల్వే మేనేజర్ లోకో పైలట్‌లతో చర్చించి వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. లోకో రన్నింగ్ సిబ్బందికి అనుకూలమైన పని పరిస్థితులు ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డాక్టర్ అనిరుధ్ పమర్, హైదరాబాద్ డివిజన్ మెకానికల్ ఇంజనీర్ జీషన్ అహ్మద్ లోకో పైలట్ల పని తీరు, క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్‌లో సిబ్బందికి అందిస్తున్న సౌకర్యాలపై దృశ్య మాధ్యమం ద్వారా మీడియాకు వివరించారు. క్రూ బుకింగ్ లాబీ రన్నింగ్ స్టాఫ్‌ను డ్యూటీ కి తీసుకోవడానికై కేంద్రంగా పనిచేస్తుందని, ఈ లాబీలో లోకో పైలట్‌లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, రైలు మేనేజర్‌లు (గార్డులు) సైన్ ఆన్/ సైన్ ఆఫ్ చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ కియోస్క్ (బ్రీత్ ఎనలైజర్, బయో-మెట్రిక్ వెబ్‌క్యామ్) లు ఏర్పాటు చేశారు. డ్యూటీని చేపట్టే ముందు లోకో పైలట్‌లు బ్రీత్ అనలైజింగ్ టెస్ట్ నిర్వహించి నో సిగ్నల్ పాసింగ్ ఎట్ డేంజర్ పై ప్రమాణం చేయాలని, రైళ్లు సాఫీగా సురక్షితంగా నడుస్తున్నాయని నిర్ధారించడానికి వారికి అందుబాటులో ఉంచిన అన్నీ కొత్త సర్క్యులర్ (భద్రత) ల ను విధిగా చదవాలని ఆయన తెలిపారు. అనంతరం క్రూ రన్నింగ్ రూమ్ లోని అన్ని విభాగాలను ఆయన కలియతిరిగి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుకు ఎంపీ, ఎమ్మెల్సీ పలువురు ఎమ్మెల్యేలు అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఆగ్రోస్) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజు ని పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి .అభినందనలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ , జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు , శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ , నిజామాబాద్ జిల్లా మాజీ డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు. తదితరులు, ఉన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రిక
శుక్రవారం,
12-07-2024


# ఎన్నికల ఏర్పాట్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పోలింగ్ సిబ్బంది భోజనం ఏర్పాట్ల కోసం టెండర్ ద్వారా ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను సంబంధిత అధికారులు వెంటనే చెల్లించాలని బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పట్నం శ్రీశైలం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సాధారణ పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ నియోజకవర్గం - 049 ఎన్నికల నిర్వహణ పనులు, ఏ ఎమ్ ఎఫ్,బి ఎం ఎఫ్,డి ఆర్ సి, ఫుడ్ తాము ఒప్పందం చేసుకున్న మొదలైన పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు గడిచిన నాలుగు నెలల తర్వాత 50 శాతం బిల్లులు చెల్లించారని, మిగతా 29 లక్షల 86 వేల రూపాయల పెండింగ్ బిల్లుల కోసం సంబంధిత అధికారులైన నోడల్ ఆఫీసర్, రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను కలసి తమ గోడు వెల్లబోసుకున్న వారి



నుండి స్పందన కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణ కోసం తెలిసిన వారి దగ్గర అప్పు చేసి ఏర్పాట్లను పూర్తి చేసామని, సకాలంలో పెండింగ్ డబ్బులు అధికారులు చెల్లించకపోవడంతో అప్పుల వాళ్లు ఇంటి దగ్గరకు వచ్చి గొడవ చేస్తూ తమ పరువును బజారుకు ఈడుస్తున్నారని,ఈ విషయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి వికాస్ కుమారును కలసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ విషయంపై ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ను వివరణ కోరేందుకు తాము జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి తమ బిల్లులను వెంటనే చెల్లించాలని పట్నం శ్రీశైలం విజ్ఞప్తి చేశారు.

## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సిఐ హబీబుల్లాఖాన్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శంకర్‌పల్లి సిఐ హబీబుల్లాఖాన్, ఎస్సైలు సంతోష్ రెడ్డి, సత్యనారాయణలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి సీఐ, ఎస్ఐలకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దేవకుమార్, భార్గవి, అంజయ్య, మురళీధర్, గోపాల్, జ్యోతి, సోనీ, ధర్మారెడ్డి, కావ్య, సాయికుమార్, వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్, భజన మండలి చైర్మన్ సదానందం గౌడ్, గౌరవ అధ్యక్షులు దర్శన్ గౌడ్, ఆలయ కమిటీ, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
## చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహోత్సవం కార్యక్రమం గురువారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధి ఎమ్మెన్నార్ కాలనీ లో చేపట్టారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మరియు కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పకృతిని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాలన్నారు. మొక్కలు పెంచడం వల్ల సమయానికి వర్షాలు కురిసి పంటలు పండే అవకాశం ఉంటుందన్నారు. పెంచకపోవడం వల్ల జీవకోటి మనగడకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. మొక్కలు జీవకోటి మనుగడకు తల్లి పాత్ర పోషిస్తాయని అన్నారు. రానున్న రోజుల్లో నీడను ఇచ్చే చెట్లతో పాటు వన్యప్రాణులకు పండ్లు ఫలాలు ఇచ్చే చెట్లను పెంచుతాం అని అన్నారు. వన మహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడే బాధ్యత మన అందరి బాధ్యత అని తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రతి కాలనిలో పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేల మొక్కలు, పూల చెట్లను నాటాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలి అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ అంజన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి

- ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నేటి సమాజంలో పత్రికలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని, సమాజంలో నెలకొన్న సమస్యలను నిర్భయంగా వ్రాయడంలో జర్నలిస్టులు ముందు వరుసలో నిలవాలని, పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ను సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ దార్ల.శ్రీనివాస్, వే టు న్యూస్ సీనియర్ రిపోర్టర్ రిషి వేముల గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను బహుమతిగా అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## 33/11 కె.వి మదర్ డైరీ ఫీడర్ పరిధిలో నేడు స్వల్ప విద్యుత్ అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మదర్ డైరీ 33/11 కె.వి.ఎస్ ఎస్ నుండి స్వాతి రెసిడెన్సి 11 కె.వి ఫీడర్ నుండి వెలుపడే విద్యు త్ సరఫరాలో కొత్త సర్వీస్ కనెక్షన్లు విడుదల చేయడంతో పాటు,కొన్ని చిన్న మెయింటెనెన్స్ పనులు చేపట్టడం జరుగుతున్న కారణంగా స్వల్ప వ్యవధి సుమారు 30 నిమిషాల పాటు క్రింద తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ విద్యుత్ ఏఈ ఆంజనేయులు తెలిపారు. శ్రీ గాయత్రి, వీరన్న గుట్ట, ఆకాష్ నగర్, అంజలి రెసిడెన్సి, స్వాతి రెసిడెన్సి, హతిగూడ, అంజనాద్రి, శ్రీరామ్ నగర్, పవనగిరి కాలనీ, శివం హిల్స్, రాజరాజేశ్వరి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ శాఖ అధికారులకు కాలనీ ప్రజలు సహకరించవలసిందిగా ఏఈ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్....**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్ గండి మైసమ్మ బదురుపల్లి చౌరస్తా దగ్గర మేకల వెంకటేశం ఏసీ ఫంక్షన్ హాల్ లో కాసాని కీర్తన,కాసాని మహేష్ ల కుమారుడు చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్,మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో హాయిగా ఆడుతూ పాడుతూ జీవించాలని క్రమశిక్షణతో ఎదగాలని ఉన్నత శిఖరాలను తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయుష్మాన్ భవ అంటూ దీవించారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్ తాత అవ్వ కీర్తిశేషులు కాసాని సత్యనారాయణ-కాసాని స్వరూప,అమ్మమ్మ తాతయ్యలు బొర్ర నాగమణి-బొర్ర సత్యనారాయణ ముదిరాజ్, బాబాయ్-పిన్ని:కాసాని రాజేష్-కాసాని శ్వేత,మేడ్చల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గొంటు ముకుందం,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పట్లూరి మోహన్ కృష్ణ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని చిరంజీవి కాసాని చార్విక్ ముదిరాజ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.. వెంకటేష్ గౌడ్**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జి.ఎచ్.ఎం.సి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. భావితరాలకు మనమిచ్చే ఆస్తి స్వచ్ఛమైన పర్యావరణమే అని అన్నారు. వనమహోత్సవంలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, భాస్కర్ రెడ్డి, నాగేషగౌడ్, పోశెట్టిగౌడ్, కాజామియా, రాజుగౌడ్, ఉమేష్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, పుట్టం దేవి, సౌందర్య, లక్ష్మి, సరిత...జి.ఎచ్.ఎం.సి అధికారులు యూ బి డి సూపర్వైజర్ నాగ రాణి, మల్లేష్, సుధాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం

**రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు**
**నిర్వహణ కార్యదర్శి పదవీకాలం ముగిసిందని ఒక వర్గం**
**బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి రెండు సంవత్సరాలు కొనసాగుతాను..**
**నిర్వహణ కార్యదర్శి సంగీత్ రావు స్పష్టత**
**రూ.3.70 లక్షల మిగులు బడ్జెట్ పై ఆమోదం తెలపని అసమ్మతి వర్గం**
**డీఈవో రాకపోవడంతో అంతా అసహనం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభంలో క్రీడల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం ప్రశ్నార్థకంగా నిలిచి పోయింది. విద్యాశాఖ పరిధిలో ప్రతి సంవత్సరం క్రీడల నిర్వహణ ఏర్పాట్ల విషయంపై ప్రస్తుత క్రీడల నిర్వహణ కార్యదర్శి సంగీతరావు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా నిర్వహణ కార్యదర్శి తన నివేదికను సమర్పించారు. అదేవిధంగా ఇప్పుడు వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖాతాలో మూడు లక్షల 70 వేల మిగులు బడ్జెట్ ఉందని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం నిర్వాహణ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండు సంవత్సరాల పాటు ఆయన జిల్లా అంతర్ పాఠశాలల క్రీడల నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ప్రస్తుతం నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సంగీతరావు 2022 సెప్టెంబర్ నెలలో బాధ్యతలు స్వీకరించగా 2024తో పదవి కాలం ముగుస్తుందని స్పష్టం చేశారు. అయితే వాస్తవంగా ఎస్ జి ఎఫ్ గైడ్ లైన్స్ ప్రకారం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పదవి కాలం వర్తిస్తుందని వాదనలు జరిగాయి. ఈ లెక్కన 2022 సెప్టెంబర్ లో బాధ్యతలు చేపట్టిన సంగీతరావు తన పదవీకాలం 2024 జూన్ తో ముగుస్తుందని వాదనలు జరిగినట్లు తెలిసింది. కానీ సంగీతరావు తన పదవి కాలం 2024 నవంబర్ తో ముగుస్తుందని నొక్కి ఒక్కానించారు.

అంతేకాకుండా ఇదివరకు ఉన్న నిర్వాణ కార్యదర్శి నాలుగు సంవత్సరాల పాటు కొనసాగగా ఈ విషయాన్ని ఎవరు అభ్యంతరం తెలియజేయలేదని, అందులో ఆంతర్యం ఏంటని సంగీతరావు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తన పదవి కాలం మాత్రం ఈ సంవత్సరం నవంబర్ వరకు ఉంటుందని తెలియజేస్తున్నారు. ఇకపోతే బడ్జెట్ విషయంలో ఇదివరకు కేవలం రూ.34 వేల బడ్జెట్ తో సంగీతరావు బాధ్యతలు స్వీకరించానని, ప్రస్తుతం మూడు లక్షల 70 వేల రూపాయల మిగులు బడ్జెట్ ను నివేదికలో సమర్పించగా దానికి సంబంధించిన పూర్తి ఆధారాలను పొందుపరచాలని మరో వర్గం ప్రశ్నించింది. దీంతో ఈ మిగులు బడ్జెట్ పై సభ్యులు ఆమోదించకపోగా ఆధారాల వివరాల విషయంలో స్పష్టత తేలలేదు. ఇదిలా ఉండగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తారు. ఆయన సమక్షంలో జరగాల్సిన ఈ సమావేశం ఆయన లేకుండానే జరగడం గమనార్హం. అప్పటికే కమిటీ సభ్యులు డి ఈ ఓ కు సమాచారం ఇచ్చి సమావేశానికి హాజరు కావాలని కోరినప్పటికీ డిఈఓ అత్యవసర సమావేశంలో ఉన్నందున స్పందించలేదని తెలిసింది. అప్పటికే కాలాతీతమవుతున్నం దున సమావేశానికి హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులంతా ఒక్కొక్కరుగా అక్కడి నుంచి బయటికి వెళ్లిపోయారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి హాజరు కాలేకపోవడంతో ఈ సమావేశాన్ని వాయిదా వేయాలని ఒక వర్గం నిర్ణయించింది. కానీ ప్రస్తుత నిర్వహణ కమిటీ మాత్రం డిఈఓ అనుమతితోనే సమావేశం జరిగిందని, తిరిగి సమావేశం నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఏది ఏమైనాప్పటికీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కార్యదర్శి పదవీకాలం మాత్రం విద్యా సంవత్సరంతో ప్రారంభమై తిరిగి విద్యా సంవత్సరంతోనే ముగుస్తుందని గైడ్లైన్స్ లో ఉన్న స్పష్టతను ఇచ్చారు.సమావేశం వాయిదా జరగలేదు.. నవంబర్ వరకు నా పదవీకాలం.. సంగీతరావు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి కన్వీనర్ గా ఆయన సమక్షంలో జరగాల్సిన ఈ సమావేశంలో ఆయన అత్యవసర సమావేశం కారణంగా హాజరు కాలేక పోయారు. ఆయన అనుమతితోనే సమావేశం కొనసాగించా ము. సమావేశం అధికారికంగానే జరిగింది. ఈ సమావేశం వాయిదా వేయడం కానీ తిరిగి సమావేశం నిర్వహించడం కానీ ఉండదు. అంతేకాకుండా రెండు సంవత్సరాల నిర్వహణ కార్యదర్శి పదవి 2024 నవంబర్ వరకు ఉంది. అప్పటివరకు నేనే కొనసాగుతాను. ఇదివరకు ఉన్న నిర్వహణ కార్యదర్శి నాలుగు సంవత్సరాల పాటు కొనసాగినప్పటికీ అభ్యంతరాలు ఎందుకు తెలపలేదు..? నేను బాధ్యతలు స్వీకరించిన సమయంలో రూ.34లు మిగులు బడ్జెట్ ఉండగా ప్రస్తుతం రూ.3,70,000లు మిగులు బడ్జెట్ సమకూర్చాం. పదవి కాలం కొనసాగడం, ఆపై జరిగే నిర్ణయాలన్నీ అధికారికంగా, ఎయిర్ లైన్స్ ప్రకారం కన్వీనర్ సూచనల మేరకే ఉంటాయి. అందులో ఎటువంటి సందేహం లేదు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో రెచ్చిపోతున్న దొంగలు

**సీసీ నేత్రాలలో బంధీలవుతున్న దొంగలు..పోలీసులకు పట్టుబడరా?**

**బైకులతో పాటు అపరించబడుతున్న వ్యవసాయ ట్రాక్టర్‌లు**

**దొంగల భయంతో వణికి పోతున్న ప్రజలు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







యాదాద్రి భువనగిరి జిల్లాలో బైక్ దొంగలతో పాటు దొంగలు రెచ్చిపోతున్నారు. దొంగల ఫోటోలు సీసీ కెమెరాలలో నమోదైతున్నప్పటికీ చాకచక్యంగా పోలీసులకు పట్టు పడకుండా తప్పించుకోవడం విశేషం. ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న ఐదుగురు దొంగలను పట్టుకొని సుమారు 60 బైక్లను రికవరీ చేశారు. పట్టుబడ్డ ద్వి చక్ర వాహనాల దొంగలలో నలుగురు దొంగలు పల్నాడు జిల్లా వాసులుగా, ఒకరేమో తెలంగాణ రాసి గా పోలీసులు ప్రకటించారు. ఇటీవల కాలంలో జీవనోపాధి కోసం ఉత్తప్రదేశ్, బీహార్, ఒరిస్సా, బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాలతో పాటు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వేలాది మంది కార్మికులు ఈ ప్రాంతానికి వలస వస్తున్నారు. ముఖ్యంగా ఈ వేలాదిమంది కార్మికులు ఇటుకల ఇటుక బట్టీల వద్ద పని చేయటన గాక, ప్రతి గ్రామ గ్రామాన విస్తరించారు. ముఖ్యంగా మీరందరూ ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వలస రావాలంటే ఇంటర్ స్టేట్ లేబర్ యాక్ట్ అనుసరించి ఆయా రాష్ట్రాల లేబర్ కమిషన్ల ద్వారా కార్మికుల గుర్తింపు పొందిన ఆధారాలతో కూడిన జాబితాలతో మొఖదలు తమ వెంట తీసుక వచ్చి. వారి వివరాల తో కూడిన లేఖ ప్రతులను ఆయా పోలీస్ స్టేషన్లో, లేబర్ కార్యాలలో నమోదు చేసుకు కోవాల్సి ఉంటున్నది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చే వారందరూ గుంపులు గుంపులుగా ఆయా ప్రాంతాలలో నివసిస్తుంటారు. అద్దెలకు కక్కుర్తి పడి ఇతర ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వారి గృహాలను అద్దెకు ఇచ్చే ముందు వారి ఆధార్ కార్డులతో పాటు వారి నీకెం తెలుసుకొని అద్దెకి ఇవ్వాల్సి ఉంటుందన్న అంకిత గానం గృహ యజమానులకు లేకపోవడంతో వారు చేసే పనులపై నిఘా లేకపోవడంతో ప్రతిచోట అసాంఘిక కార్యక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ప్రతి పట్టణాలలో, గ్రామంలో విస్తరించి ఉన్న వీరు దొంగతనాలు జరిగిన ప్రాంతాలలో పట్టుబడుతున్న వారు ఆంధ్ర ప్రాంత వాసులు, బిహార్, ఒరిస్సా, బీహార్ యూపీ బెంగాల్ వాసులు గుర్తింపబడుతున్నారని నిఘా వర్గాలు తెలుపుతున్నాయి. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్నవారు ఇక నేత్రాలలో స్పష్టంగా కనిపిస్తున్నారు. అంతేగాక ఇటీవల కాలంలో బీబీనగర్ మండలం మగ్దుమ్ పల్లి గ్రామానికి చెందిన ఒక రైతు ట్రాక్టర్ అపరించబడింది. అదేవిధంగా భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామ శివారులోని జిటోల్ల బావి దగ్గర పార్టీ చేసి ఉంచిన ట్రాక్టర్ ను దొంగలు ఎత్తుకు ఎత్తుకపోయినట్లు తెలిసింది. అదేవిధంగా బోనగిరి బస్టాండ్ పార్కింగ్ లో, ఆయా హెూటళ్ల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను దొంగలు అపహరించుకొని పోవడంతో వాహనాల యజమానులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు వివిధ రాష్ట్రాల నుండి వలస వస్తున్న కార్మికుల వివరాలను, వారి ఆధార్ కార్డులను ఇంటర్ స్టేట్ లేబర్ యాక్ట్ కింద సేకరించి వారి వద్ద భద్రపరచుకోకుంటే భవిష్యత్తులో తెలంగాణ ఇతర రాష్ట్రాల కార్మికులతో విరాజిల్లా బోతున్నాయని, అంతేగాక ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ ప్రాంతాలు క్రైమ్ తో విరాజిల్లనున్నాయని పలువురు భావిస్తున్నారు.

## వర్ద్ అండ్ డీడ్ విద్యార్థులకు అవగాహన కల్పించిన డా. జహీదాబేగం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ప్రిపేరింగ్ యంగ్ మైండ్స్ అనే అంశంపై ప్రతి విద్యార్థి కనీస అవగాహన పెంచుకోవాలని గిన్నిస్ రికార్డ్ గ్రహీత, తెలంగాణ రాష్ట్ర బెస్ట్ టీచర్ డాక్టర్ జహీదా బేగం విద్యార్థులకు సూచించారు. హయత్ నగర్ లోని వర్ద్ అండ్ డిడ్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డాక్టర్ జహీదాబేగం ముఖ్య అతిథిగా విచ్చేసి,కళాశాల ప్రిన్సిపాల్ సునీత తో కలిసి విద్యార్థులను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ కెరియర్ గైడెన్స్ పై స్పీకర్ గా ఆమె సుమారు రెండు గంటల పాటు అనర్గళంగా ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన,మాదకద్రవ్యాల పై విద్యార్థుల కు అవగాహన, ఎవరైనా వ్యక్తులు అమ్మాయిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే భయం లేకుండా రాచకొండ షీ టీంకు ఎలా సమాచారం అందించాలని అంశంపై వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మై భారత్ పోర్టల్ పై అవగాహన కల్పించారు. యాంటీ డ్రగ్, యాంటీ ర్యాగింగ్స్ పై విద్యార్థులకు పూర్తిగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత విద్యార్థులకు ముఖ్యమైన పలు అంశాలపై అవగాహన కల్పించిన స్పీకర్ డాక్టర్ జహీదా బేగంను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్ రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మల్ రెడ్డి రామ్‌రెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సైదులు ముదిరాజ్ పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా జగన్నాధుని బ్రహ్మోత్సవాలు..

**ముఖ్య అతిధిగా బండి రమేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ లో జగన్నాథ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా తొమ్మిది రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు న గురువారం బలరాముడు, సుభద్ర, జగన్నాథుడికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ స్వామివారి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పించాల్సిందిగా రమేష్ కు వినతిపత్రం అందజేశారు దీనిపై సానుకూలంగా స్పందించిన రమేష్ అధికారులతో మాట్లాడి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పుష్పారెడ్డి లక్ష్మణ్ శ్రీకాంత్ పటేల్ నరేంద్ర మోడీ రాజ్ అనిల్ రామ్మోహన్రావు అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు డా. రేవతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డా. రేవతి రెడ్డి హెచ్చరించారు. గురువారం శంకర్‌పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల సబ్ సెంటర్ల సూపర్వైజర్లు, ఏఎన్ఎంఎస్ సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రేవతి మాట్లాడుతూ జేఈ వ్యాక్సినేషన్ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో వస్తున్న సీజనల్ వ్యాధుల నుండి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది డ్యూటీలో కచ్చితంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్లు ఉన్నారు.

## ఉన్మాది ఘాతుకం (మొదటి పేజీ తరువాయి)..

మేకల నాగరాజు (బన్నీ) తన అమ్మమ్మ సొంత ఊరు గూడూరు మండలం గుండెంగ గ్రామంలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో మృతుడు శ్రీనివాస్ కూతురు దీపిక, మేకల నాగరాజు కొన్ని నెలలుగా ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. దీపిక తల్లిదండ్రులకు ప్రేమ పెండ్లి ఇష్టం లేకపోవడంతో పలుమార్లు పెద్దమనుషుల వద్ద పంచాయితీ పెట్టించారు. అప్పటి నుంచి దీపిక తల్లిదండ్రుల వద్దే ఉంటుంది. ఈ క్రమంలో ఆగ్రహించిన నాగరాజు.. బుధవారం అర్ధరాత్రి వేట కొడవలితో దాడికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావంతో దీపిక తల్లి అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. నాగరాజు దాడి చేస్తుండగా అడ్డు వచ్చిన దీపిక, ఆమె తమ్ముడు మదన్‌లాల్‌పైనా దాడి చేయగా వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హంతకుడిని వెంబడించగా వారిపై కూడా దాడికి యత్నించాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న దీపిక, మదన్‌లాల్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రయివేటు అంబులెన్స్ ద్వారా వరంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ చంద్రమోహన్, నర్సంపేట ఎస్ఐ అరుణ్‌కుమార్, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం మధ్యాహ్నం మృతదేహాలతో నర్సంపేట పోలీస్ స్టేషన్ ముందు మృతుల బంధువులు ఆందోళన చేపట్టారు. పోలీసులు వారితో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

## ఫతేనగర్ డివిజన్‌లో ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అధికారులతో కలసి ఫతేనగర్ డివిజన్ లోని జింకలవాడ, ప్రభాకర్ రెడ్డి నగర్ బస్తీ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి నగర్ జింకలవాడ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురౌతుందని, ఇట్టి భూమిని సర్వే చేయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయమని, ఈ ప్రభుత్వ భూమి నందు బౌండరీలు పెట్టాల్సిందిగా ఎమ్మార్వో ఆర్ఐను ఆదేశించారు.

## 24 నుంచి బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)..

చేయలేదు. ఏటా జూన్, జూలై నెలల్లో రైతుబంధు ఇచ్చేవారు. ఇప్పటికే ఆలస్యమై, రైతులు పెట్టుబడి సాయం కోసం చూస్తున్నందున.. తప్పకుండా ఈ సమావేశాల్లోనే రైతు భరోసాపై చర్చ చేపట్టి, అనంతరం విధివిధానాలు రూపొందించాల్సి ఉంటుంది. అందుకే, లఘు చర్చ కింద పథకంపై చర్చను చేపట్టి, సభ్యుల అభిప్రాయాలు తీసుకోనుంది. ఇదే సందర్భంలో రైతు రుణ మాఫీ గురించి కూడా చర్చకు వచ్చే అవకాశాలున్నాయి.

### రాష్ట్ర చిహ్నం.. తెలంగాణ తల్లి విగ్రహంపై..

తెలంగాణ రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పనపైనా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చ చేపట్టవచ్చని తెలుస్తోంది. వీటిపై గతంలో సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో నిపుణులతో చర్చించారు. చిహ్నం నుంచి చార్మినార్, కాకతీయ కళా తోరణాన్ని తొలగిస్తారంటూ కథనాలు రావడంతో తీవ్ర వివాదం రేగింది.

# 120 పడకల, మహిళల, శిశు సంరక్షణ అంకుర ఆసుపత్రి ప్రారంభం

**కూకట్‌పల్లిలో అంకుర ఆసుపత్రిని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ..**

**అందరికీ ప్రపంచ స్థాయి గైనకాలజీ పీడియాట్రిక్ కేర్ అందించడానికి అంకుర ఆసుపత్రి కట్టుబడి ఉంది : టి.రఘునాథ్ స్వామి, డిఎం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహిళ శిశు సంరక్షణ ఆసుపత్రుల యొక్క ప్రముఖ విశ్వసనీయ చైన్ అంకుర హాస్పిటల్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో తమ నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించింది. భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో, అంకుర, 9మ్ బై అంకురతో ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశాలో 14 ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉంది. లక్షలాది మంది విశ్వసించే అంకుర, ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా సన్నద్ధమైన, డిజిటలైజ్డ్ సెంటర్‌గా అభివృద్ధి చెందింది. అన్ని వయసుల మహిళలు పిల్లలకు సంబంధించిన పూర్తి ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా సమగ్ర సంరక్షణను అందిస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన హాస్పిటల్ ఆకట్టుకునే రరీతిలో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. అసాధారణమైన వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్న అంకుర తమ నిబద్ధత ను కొనసాగిస్తుంది. 2011లో ప్రారంభమైనప్పటి నుండి, కేపిహెచ్‌బిలోని అంకుర హాస్పిటల్, మహిళలు పిల్లలకు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. లెవెల్ ఐఐఐ, నిఐ సీయూ పీఐసీయూ , ఆధునిక సౌకర్యవంతమైన బర్తింగ్ సూట్‌లు 24 గంటలూ అత్యవసర సంరక్షణ తో సహా సరికొత్త సాంకేతికతను హాస్పిటల్ కలిగి వుంది. అదనంగా, ఇది ప్రత్యేకమైన అంబులెన్స్ సేవ నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టులు మహిళలు , పిల్లల కోసం పీడియాట్రిక్ రుమటాలజీ, ఇమ్యునాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, హెమటాలజీ, ఆర్థోపెడిక్స్ ఎండోక్రినాలజీ వంటి అరుదైన స్పెషాలిటీస్ కవర్ చేసే వివిధ సూపర్ స్పెషలిస్ట్‌ల బృందాన్ని సైతం కలిగి ఉంది. దేశవ్యాప్తంగా నిఐసీయూ పీడియాట్రిక్ సర్జరీ పీడియాట్రిక్ యూరాలజీలో అధిక విజయాలను సాధించటం ద్వారా అంకుర గుర్తింపు పొందింది. విశాలమైన చిన్నారులకు అనుకూలమైన ఇంటీరియర్‌లు కలిగిన కొత్త కూకట్‌పల్లి సెంటర్, సౌకర్యవంతమైన వాతావరణంలో అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణను అందుకోవడానికి మహిళలు పిల్లలకు అనువైన ప్రదేశం. గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్యవంతమైన బర్తింగ్ సూట్‌లు, అధునాతన ఔషధ సంరక్షణ అధిక-నాణ్యత గల ప్రినాటల్ పెరినాటల్ కేర్‌లను పొందవచ్చు. ముఖ్యంగా, ఈ కేంద్రం వాటర్ బర్తింగ్ ను అందిస్తుంది, సహజమైన నొప్పిలేకుండా ప్రసవించే పద్ధతి ఇది. నొప్పి లేకుండా ప్రసవం, సహజ ప్రసవం సిజేరియన్ విభాగాలు వంటి ఇతర ప్రసవ ఎంపికలతో పాటు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నిపుణుల సంరక్షణ అందించబడుతుంది. ఈ సెంటర్ లోని లెవెల్ ఐఐఐ ఎన్ ఐసీయూ పీఐసీయూ లు నెలలు నిండకుండానే పుట్టిన నవజాత శిశువులకు అత్యున్నత స్థాయి క్లిష్టమైన సంరక్షణను అందించడానికి తగిన సౌకర్యాలు కలిగి ఉన్నాయి. వీటిలో మరీ తక్కువ నెలల్లోనే జన్మించి చాలా తక్కువ బరువున్న శిశువులు అటువంటి సంరక్షణ అవసరమయ్యే పిల్లలకు కూడా మెరుగైన చికిత్స అందిస్తారు. నిపుణులైన నియోనాటాలజిస్టులు, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్‌లు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అత్యుత్తమ క్రిటికల్ కేర్ సేవలను అందించడానికి 24/7 అందుబాటులో ఉంటారు. పెద్ద విలాసవంతమైన ప్రాంగణాలు సౌకర్యం కోసం క్రాస్-ఇన్‌ఫెక్షన్‌లను నివారించడానికి, రోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడ్డాయి. ఈ కేంద్రం రోగుల సౌకర్యార్థం 24/7 ఫార్మసీ మరియు డయాగ్నస్టిక్ సేవలను కూడా అందిస్తుంది. అంకుర హాస్పిటల్ ఈ సదుపాయాన్ని ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజ నరసింహ, కూకట్‌పల్లిలో మహిళలు పిల్లలకు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ అత్యాధునిక సదుపాయం ఒక ముఖ్యమైన ముందడుగు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళలు శిశు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్‌మార్క్‌లను నెలకొల్పినందుకు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడినందుకు అంకుర హాస్పిటల్‌ను ప్రశంసించారు. వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు ఈటల రాజేందర్, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు లావు కృష్ణ దేవరాయులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే , ఆరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే , మాధవరం కృష్ణారావు, దుబ్బాక నియోజకవర్గ, గౌరవ ఎమ్మెల్యే కొత్తప్రభాకర్ రెడ్డి, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాచర్ల నియోజకవర్గం, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాధవరం రోజా దేవి, కార్పొరేటర్, 122 వివేకానంద నగర్ కాలనీ డివిజన్, డాక్టర్ టి . రఘునాథ్ స్వామి, డిఎం హెడ్ ఆఫీస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, వారి సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. మహిళలు పిల్లలకు అత్యున్నత స్థాయిలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర హాస్పిటల్ కట్టుబడి ఉంది, వైద్య రంగంలో విశ్వాసం, శ్రేష్ఠతకు ఇది తోడ్పడుతుంది.

TIMES OF VARTHA (12-07-24)_times of varha main (13-2).qxd 7/12/2024 5:53 AM Page 7

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
12-07-2024


## అంగన్వాడి టీచర్లకు ప్రీస్కూల్ శిక్షణ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 2024-2025 విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నూతన విద్యా విధానం పట్ల జిల్లాలలోని అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం మడికొండ మహిళ ప్రాంగణమును స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి హైమావతి సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ శిక్షణ అంగన్వాడీ టీచర్లకు సమర్ధవంతమైన టీచర్లుగా మారడంలో సహాయ పడుతుందన్నారు. ఈ శిక్షణ నూతన విద్యా విధానం యొక్క లక్ష్యము, ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలపై దృష్టి పెడుతుందన్నారు. మూడవ తరగతి ముగిసేలోపు దేశంలోని ప్రతి పిల్లవాడు దీనిని సాధించడమే దీని లక్ష్యం. ఈ కార్యక్రమము వల్ల పిల్లలు శారీరక అభివృద్ధి, మెరుగైన ఆరోగ్యాన్ని, శ్రేయస్సును కలిగి ఉండటము, పిల్లలను మంచి సంభాషణకర్తలుగా చేయడంలో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిడిపిఓ విశ్వజ, మాస్టర్ ట్రైనర్స్ సూపర్వైజర్లు బత్తిని రమాదేవి, ఛాయా, అంగన్వాడి టీచర్ సునీత, సూపర్వైజర్లు లావణ్య, ఆశా, సుజన, భాగ్యమ్మ, పద్మలత, వెంకటేశ్వరి, మాధవి, రమ, బీసీ జోష్నా తదితరులు పాల్గొన్నారు.



## పన్నుల ఎగవేతపై కఠినంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)..

చేయాలని సీఎం ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయం ఎందుకు తగ్గిందని ఆయన ప్రశ్నించారు? ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను ఆరా తీశారు. మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సమావేశంలో నిర్ణయించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆదేశించారు. రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని రేవంత్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయనీ, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించేందుకు వీలుగా పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందనీ, తిరిగి పన్ను వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏ మేరకు ప్రభావం పడిందో అధ్యయనం చేయాలంటూ సీఎం అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### 'రైతుబంధు' పై ప్రభుత్వం సంచలన నిర్ణయం

### వ్యవసాయేతర భూములకు చెల్లించిన సొమ్ము రికవరికి ఆదేశాలు

'రైతుబంధు' నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యవసాయేతర భూములకిచ్చిన రైతుబంధు సొమ్మును వెనక్కి తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయేతర భూములకు గతంలో చెల్లించిన సొమ్మును రికవరీ చేయనున్నారు. ఈ క్రమంలో మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం రైతు యాదగిరిరెడ్డికి అధికారులు నోటీసులిచ్చారు. రైతుబంధుగా తీసుకున్న రూ.16 లక్షలు తిరిగి చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి వ్యవసాయేతర భూములను గుర్తించి, వాటికి చెల్లించిన రైతుబందు సొమ్ము రికవరికి చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.

# భువనగిరి మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం

**పొంచి ఉన్న జింక వైరస్ ప్రభలనున్న డెంగ్యూ జ్వరాలు.**

**ఎవరు పబ్లిక్ హెల్త్ కార్మికులు,ఎవరు అవుట్ సోర్సింగ్ కార్మికులు వారి పని తీరుపై కరువైన అజమాయిషీ.**

**అభివృద్ధి, గ్రీనరీ పనులు, సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలేవి?**

**అద్వాన స్థితిలో డ్రైనేజీలు,**

**అవెన్యూ, ప్లాంటేషన్ సంరక్షణ చర్యలపై అధికారుల తనఖీలేవి??**

**డిఎంహెచ్ ఓ అనుమతి పొందిన జవానులు ఏరి?**

**పారిశుద్ధ్యం పనుల అమలపై కలెక్టర్ వార్డులు పర్యటించాలని పట్టణ ప్రజల డిమాండ్**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్ లపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికైన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టి నెగ్గించుకున్నారు. తదనంతరం చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైస్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుచుకుని నాలుగు నెలలు అయినప్పటికీ మున్సిపల్ సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన ఉన్న నిర్వహించడం లేదని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఇటీవల మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే వర్షాకాలం ప్రారంభం లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో డెంగ్యూ జ్వరాలు ప్రభలకుండా, పొంచి ఉన్న జింక వైరస్ విస్తరించకుండా, పటిష్టమైన పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. పట్టణ పరిధిలోని 35 అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దోమల వల్ల వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ కార్మికులకు సంబంధిత అధికారులతో శిక్షణా తరగతులు నిర్వహించాల్సి ఉంది. వార్డుల నుండి చెత్తను సేకరించే మునిసిపల్ కార్మికులు వారి ఆరోగ్యాని ఎలా కాపాడుకోవాలో అవగాహన సమావేశాలను నిర్వహించాల్సి ఉంటుంది. అంతేగాక పట్టణంలోని పలువార్డులలో గ్రీనరీ అభివృద్ధి కోసం, అవెన్యూ ప్లాంటేషన్ సంరక్షణ చర్యలను తీసుకున్నందుకు మున్సిపల్ అధికారులు పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేయాల్సి ఉంటుంది. అంతేగాక జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కార్మికులతో సమావేశాలు నిర్వహించుకొని పట్టణంలో పారిశుద్ధ్యపనుల నిర్వహణ పై కార్య చరణ ప్రణాళికను పొందించుకోవాల్సి ఉంటుంది.ఇది ఇలా ఉండగా 30 పర్మినెంట్ పబ్లిక హెల్త్ కార్మికులు,150 అవుట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. పనిచేస్తున్నారు. అయితే వార్డులలో కార్మికులు చేసే పనులపై అజయ్ కోసం ప్రభుత్వం డిఎం అండ్ హెచ్ ఓ విశాఖ నుండి ఉత్తరం పొందిన వారికే జవాన్లుగా నియమించాల్సి ఉంటుంది. గతంలో భువనగిరి మున్సిపాలిలో డిఎం అండ్ హెచ్ఓ అనుమతి పొందిన జనయ్య, ముత్యాలు మరో పబ్లిక్ హెల్త్ వర్కర్ పనిచేసేవారు. వారు మృతి చెందిన అనంతరం 30 మంది పర్మినెంట్ హెల్త్ వర్కర్స్ లలో ఏ ఒక్కరు కూడా బి ఎం అండ్ హెచ్ ఓ నుండి ఉత్తర్వులు పొంది జవాన్లుగా పనిచేయడం లేదు. ప్రస్తుతం ఔట్సోర్సింగ్ కార్మికులు రాజకీయ నాయకుల అండదండలతో జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ జవాన్లకు కూడా పలు వాళ్లకు ఇన్చార్జిలుగా ఉంచడంతో ఏ వార్డులలో ఏ కార్మికులు పారిశుధ్య పనులు చేపడుతున్నారో, డ్రైనేజీ పనులు చేస్తున్నారు తెలియని పరిస్థితితులో జవాన్లు కొట్టినట్టున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా విలువ ఆవాసాల సమీపాలలో పెరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి, సాయంత్రం కాగానే దోమల నివారణ కోసం ఫాగింగ్ మిషన్ ద్వారా పొగను వెదచేల్లాల్సి ఉంటుంది. అయితే ప్రతి వార్డులలో ఇండ్ల పక్కన పెరిగిన చెట్లు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయి, అంతేగాక పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.ఇటువంటి పరిస్థితులలో భువనగిరి పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు పడకేయడంతో, ప్రాణాంతక డిగ్రీ వ్యాధి, దీనితోపాటు జింక వైరస్ ప్రభలే ఆస్కారం ఉందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొబ్బరి బోండాల దుకాణదారులు రోడ్లపైనే గ్రువాసాలు ఏర్పాటు చేసుకొని కొట్టిన కొబ్బరి చిప్పల గుట్టలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా పచ్చి కొబ్బరి చిప్పల కుప్పలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా పరిణించబడతాయని వైద్యం ఎప్పుడూ చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కమ్యూనిటీ నేతృత్వంలోని సంపూర్ణ పారిశుధ్యం, కంటైనర్ ఆధారిత పారిశుద్ధ్యం, పర్యావరణ పరిశుభ్రత, అన్ సైట్ పారిశుద్ధ్యం, స్థిరమైన పారిశుధ్యం, పారిశుద్ధ్య వ్యవస్థలలో మానవ విసర్జన మరియు మురుగునీటిని సంగ్రహించటం, నిల్వ చేయడం లేక రవాణా చేయడం చికిత్స చేయడం లేక పారవేయడం లేదా పునర్ వినియోగం, వంటి విషయాలపై మున్సిపల్ పర్మినెంట్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ కార్మికులతో అవగాహన సదస్సులను కల్పించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పడకేసిన పారిశుధ్య పనులపై దృష్టి సారించి దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించి, డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.









# డీఎస్సీ పరీక్షలు మూడు నెలలు వాయిదా వేయాలి

**ఓయూలో విద్యార్థి, నిరుద్యోగులపై పోలీసుల భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు,**

**ఏ.బి.ఎస్.ఎఫ్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద నరేష్**

**కె.యు. లైబ్రరీ ముందు డీఎస్సీ అభ్యర్థుల నిరసన**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితిని అర్థం చేసుకుని, తక్షణమే డీఎస్సీ పరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఏబిఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు పి.డి.ఎస్.యు, ఎ.బి.ఎస్.ఎఫ్. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల మానసిక సన్నద్ధత, ప్రిపరేషన్, సిలబస్ లను కనీసం పరిగననలోకి తీసుకోకుండా విద్యార్థి నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా డీఎస్సీ అభ్యర్థులు పరీక్షలు వాయిదా వేయాలని కోరుతుంటే, ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. టెట్, గ్రూప్-1, హెచ్.డబ్ల్యు.ఓ, డీఎస్సీ ఇలా వేరువేరు సిలబస్ లతో కూడిన పరీక్షలు వరుసగా నిర్వహిస్తుంటే విద్యార్థి నిరుద్యోగ అభ్యర్థులు సరైన సన్నద్ధత లేకుండానే పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు, విలువైన జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యకు సరైన పరిష్కార మార్గాన్ని చూపకుండా పోలీసులతో భౌతిక దాడులకు పాల్పడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థి, నిరుద్యోగులు, మీడియా మిత్రులపై పోలీసులు భౌతిక దాడులకు పాల్పడటాన్ని విద్యార్థులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలతో పాటు తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండించాలని కోరారు. భౌతిక దాడికి పాల్పడిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షల వాయిదా విషయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో కాకుండా, అభ్యర్థుల మానసిక స్థితిగతులను అర్థం చేసుకొని అభ్యర్థుల కోణంలో ఆలోచించి డీఎస్సీ పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు అభిరామ్, రమేష్, డి.ఎస్సి అభ్యర్థులు శ్రీకాంత్ రెడ్డి, పృథ్వీరాజ్, క్రాంతికిరణ్, శంకర్, శారద, మల్లేష్, నాగరాజు, రవీందర్, లక్ష్మణ్, అనిల్, ఎ.బి.ఎస్.ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు దార సురేష్, కె.యు.అధ్యక్షులు దుడపాక నరేందర్, కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## వడ్డీలూ చెల్లించలేని దుస్థితి: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..

ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని అన్నారు. తనను గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడు ఎలాంటి సమయంలో నైన మీ సమస్యలు తీర్చేందుకు, మీ సవాళ్ళను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని వి మర్శించారు. ఆ అప్పులకు మిత్తులు కూడా కట్టలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టి వేసి, గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయించిందని అన్నారు. కనీస అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్‌లకు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని అన్నారు. తెలంగాణలో అత్యధిక శాతం ప్రజలు హైదరాబాద్‌లోనే నివసిస్తున్నందున మౌలిక వసతుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రాధాన్యతల్ని మార్చుకుంటున్నాయన్నారు. డిఫెన్స్, ఐటీ, ఫార్మా, హెల్త్, లాంటి ప్రధానమైన రంగాలకు హైదరాబాద్ హబ్ గా ఉందని తెలిపారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు న మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వాలకు కృషి చేయాలని కోరారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్ చేయాలని, అప్పుడే ప్రజల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు పెరుగుతాయని అన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి అవేం పట్టడం లే దని ఆరోపించారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించిన డెవలెప్‌మెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నగరం పెరుగుతుంది కాబట్టి ప్రజల మౌలికవసతుల ఏర్పాటుతో పాటు ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్ అయినప్పుడే రెండిటినీ బ్యాలెన్స్ చేస్తేనే నగర అభివృద్ధి సాధ్యమవుతుందని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అది బ్యాలన్స్ లేకపోతే ముందు ముందు పెట్టుబడులు రావని తెలిపారు. ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన భారత్ త్వరలో మూడో స్థానానికి ఎగబాకనుందని ఆయ న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా మోదీ ప్రభు త్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి గెలిచాక మోదీ బొగ్గు గనుల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. దేశానికి ఈ రోజు బొగ్గు లైఫ్ లైన్ లాంటిదని, దేశంలో 85 శాతం పవర్ బొగ్గు ద్వారా ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066